# FORMATIVE ASSESSMENT - I (A.P) 8B

**• CCE MODEL •**

**సిలబస్**
1. అమ్మకోసం.
2. ఇల్లు – ఆనందాల హరివిల్లు
3. హద్దులు హద్దులు (ఉపవాచకం)

**తెలుగు** **తరగతి : 8**

సమయం : **45** నిమిషాలు | మార్కులు : **20**

| | పుస్తక సమీక్ష | ప్రాజెక్టు పని | నోటు పుస్తకం నిర్వహణా విధానం | రాతపరీక్ష | మొత్తం |
|---|---|---|---|---|---|
| కేటాయించిన మార్కులు | 10 | 10 | 10 | 20 | 50 |
| వచ్చిన మార్కులు | | | | | |

**I. అవగాహన - ప్రతిస్పందన :**

**క్రింది పేరాను చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 X 1 = 4 మా**

ఈ యాంత్రిక జీవన విధానం వల్ల కుటుంబంలోని బంధాలు, ఆనందాలు హరించిపోతున్నాయి. వ్యష్టి కుటుంబంలోని లోపభూయిష్టమైన, స్వార్థంతో కూడిన జీవనవిధానం వల్ల ఈ మార్పులు సంభవించాయి. కుటుంబసభ్యులు సుఖాల్నీ, సంతోషాల్నీ, కష్టాల్నీ, బాధల్నీ పరస్పరం పంచుకోవాల్సి ఉండగా – 'ఎవరికి వారే యమునాతీరే' అన్న విధంగా మెలగుతున్నారు. ఈ బలీయమైన కారణాల వల్లే పిల్లల్లో కొందరు అందరూ ఉండీ అనాథలుగా, మరికొందరు సమాజ వ్యతిరేకశక్తులుగా మారిపోతున్నారు. సమాజానికి పెను సవాళ్ళను విసురుతున్నారు. అశాంతి, హింసలకు ప్రధాన కారకులవుతున్నారు. పిల్లలపై తల్లిదండ్రుల ప్రభావంతో పాటు, సమాజం, సమవయస్కులు, ప్రసారసాధనాల ప్రభావం కూడా ఉంటుందని ఎవరూ కాదనలేని వాస్తవం. కాని ఇప్పటికీ మంచి కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పిల్లలు వీటన్నిటినీ అధిగమించి సమాజంలో నిలదొక్కుకుంటున్నారు.

ప్రశ్నలు :

1. యాంత్రిక జీవనం వలన ఏమి కోల్పోతున్నాము ?
జ. ..........................................................................................................

2. యాంత్రిక జీవనం వలన కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి ?
జ. ..........................................................................................................

3. పిల్లలపై ఎవరెవరి ప్రభావం ఉంటుంది ?
జ. ..........................................................................................................

4. ఎటువంటి పిల్లలు సమాజంలో నిలదొక్కుకోగల్గుతున్నారు ?
జ. ..........................................................................................................

S.R. PUBLICATIONS